దసరా శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

మహబూబాబాద్, న్యూస్‌టుడే: విజయదశమి సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ శుభాకాంక్షలు తెలిపారు. దసరా పర్వదినం ప్రతి ఒక్కరి కుటుంబంలో ఆనందోత్సవాలు నింపాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విజయదశమి స్ఫూర్తిగా జిల్లా ప్రజలు అన్ని రంగాల్లో విజయం సాధించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈనాడు
మహబూబాబాద్
శనివారం అక్టోబరు 12, 2024

వంతెన నిర్మించాలని వినతి

గార్ల, న్యూస్‌టుడే: పాకాలేటిపై హైలెవల్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి ఐపీఎస్, ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిని శుక్రవారం కోరారు. వారు సానుకూలంగా స్పందించినట్లు పీఏసీఎస్ అధ్యక్షుడు వి. దుర్గాప్రసాద్ తెలిపారు.

అమ్మవారే స్ఫూర్తి.. ఉద్యోగార్థి విజయానికి నాంది

దసరా శరన్నవరాత్రులు దేశమంతా ఎంతో కోలాహలంగా నిర్వహిస్తారు. ఉమ్మడి వరంగల్‌లో భద్రకాళి దేవస్థానం, కాళేశ్వర క్షేత్రం, కొత్తకొండ, ఐనవోలు, హనుమద్గిరి పద్మాక్షి గుడితోపాటు అనేక చోట్ల జగన్మాత ఆలయాలు కొలువై ఉన్నాయి. అమ్మలగన్న అమ్మ దుర్గమ్మ నుంచి నేర్చుకోవాల్సింది ఎంతో ఉంది. ప్రభుత్వం.. వరుసగా ఉద్యోగ నోటిఫికేషన్లను జారీ చేస్తోంది. ప్రభుత్వ కొలువు సాధించాలంటే పట్టుదల, సహనం, ఏకాగ్రత, కష్టపడే తత్వం ఉండాలి. ఆ లోకమాత నుంచి ఉద్యోగార్థులు నేర్చుకోవాల్సిన అంశాలపై కథనం.
ఈనాడు, వరంగల్, మహబూబాబాద్



కొత్త అవతారం

అమ్మవారి నుంచి ఉద్యోగార్థులు నేర్చుకోవాల్సిన మొదటి లక్షణం మార్పు. ఆ జగన్మాత లోకాలను రక్షించేందుకు అనేక మంది రాక్షసులను సంహరించింది. ఈ క్రమంలో రోజుకో అవతారంలోకి మారింది.

● **ఏం నేర్చుకుందాం:** విద్యార్థులు ఉద్యోగాలు పొందాలంటే మొదట మారాలి. ఇన్ని రోజులు ఏవేవో చిన్న ఉద్యోగాలో మరో పనో చేస్తూ ఉండొచ్చు. ఇప్పుడు కొత్త జీవనశైలి అలవర్చుకోవాలి. రోజూ ఏకాగ్రతతో చదువుతూ విద్యార్థి అవతారం ఎత్తాలి. అందులో లీనం కావాలి.

పట్టుదల

అమ్మవారు ఒక్కో రాక్షసుడిని సంహరించేందుకు ఎంతో పట్టుదల చూపింది. సహనంతో ముందుకు సాగి లోకాన్ని కాపాడింది.

● ఉద్యోగార్థులు పట్టువదలని విక్రమార్కుడి అవతారం ఎత్తాలి. ఒక్క రోజు చదివి మర్నాడు మానేస్తే ఫలితం శూన్యం. ప్రతి రోజూ కార్య దీక్షతో చదవాలి. కొలువు దక్కే వరకు సహనాన్ని కోల్పోవద్దు.

శత్రువులను జయిద్దాం

అప్పట్లో రాక్షసులే లోకానికి శత్రువులు. ఇప్పుడు రాక్షసులు మనలోనే ఉన్నారు. అవే బద్ధకం, భయం, చరవాణితో కాలక్షేపం చేయడం, అనాసక్తి..

● ఆ తల్లిని స్ఫూర్తిగా తీసుకొని వాటిని జయించాలి. ఉద్యోగార్థులు బద్ధకం వీడి ఉదయం 4 గంటలకే నిద్ర లేచి కాసేపు వ్యాయామం చేసి చదవాలి. హనుమకొండలోని కేంద్ర గ్రంథాలయంలో ఉద్యోగార్థులు ఉదయం 4 గంటల నుంచే చదవడం ప్రారంభిస్తారు. చరవాణిని కాలక్షేపం కోసం చూడొద్దు. నిరాశ అనేది మరో శత్రువు, సానుకూల దృక్పథంతో చదవడం అలవర్చుకోవాలి.

బహుముఖ ప్రజ్ఞ

మహిషాసుర మర్దిని అనేక చేతులతో యుద్ధం చేస్తుంది. ఒకేసారి అనేక పనులు చక్కదిద్దే సత్తా ఆ తల్లిది.

● ఉద్యోగార్థులు బహుముఖ ప్రజ్ఞాశాలిగా ఉండాలి. దినపత్రికలు చదివి పరీక్షలకు అవసరమయ్యే విషయాలను గ్రహించాలి. ముందే చదివిన విషయాలను పునశ్చరణ చేసుకోవాలి.

తెలివిగా ఆలోచన

అమ్మవారు రాక్షసులను సంహరించేటప్పుడు ఎంతో తెలివిగా ఆలోచించింది. రక్తబీజుడనే అసురుడికి ఒక వరం ఉంటుంది. అతని రక్తం బొట్టు నేలపై పడితే రక్తబీజులు పుట్టుకొస్తూనే ఉంటారు. అందుకే కాళీ అవతారంలో అమ్మ అతన్ని చీల్చి చండాడమే కాకుండా ఒక్క రక్తం చుక్క నేలపై పడకుండా రుధిరాన్ని పీల్చేసి సంహరిస్తుంది.

● పోటీ పరీక్షల్లోనూ తెలివైన వ్యూహం ఎంతో అవసరం. లెక్కలు వేగంగా చేయడానికి కిటుకులు అవసరం. వాటిని ఉపయోగించి తెలివిగా పరీక్ష రాయడం చాలా ముఖ్యం.

అనుకున్న లక్ష్యం నెరవేరుతుంది..

- తాటికొండాల వినయ్ శర్మ, జ్యోతిష ఆగమ పండితుడు, కొత్తకొండ దేవాలయం, హనుమకొండ

శరన్నవరాత్రుల్లో అమ్మవారిని ఆరాధించిన వారికి అనుకున్న కార్యాలు పూర్తవుతాయి. దేవీభాగవతంలో ఆ తల్లి గురించి గొప్ప వర్ణన ఉంటుంది. ఆమె సుగుణాల పుట్ట. మొదటి రోజు బాల త్రిపుర సుందరిగా.. 9వ రోజు మహిషాసురమర్దినిగా అవతరించి రాక్షసులను సంహరించి లోకానికి రక్షణనిస్తుంది.

దసరా సంబరాల వేళ 64 వసంతంలోకి అడుగిడుతున్న ఇండియన్ ఏజెన్సీస్

అరవై నాలుగు వసంతాల విజయహాసం మా కస్టమర్ దేవుళ్లకే అంకితం!



నేరెళ్ల ధనుంజయ

మా వ్యాపార విజయ ప్రయాణంలో ఎన్నో ఆత్మీయ అనుబంధాలు! వేలాది వినియోగదారుల ఆనందమయ అభిమాన చిరుజల్లులు!

అరవై నాలుగు వసంతోత్సవంలోకి అడుగిడుతున్న సమయంలో మా వినియోగదారులకు, సరఫరాదారులకు, అభిమానులకు, మిత్రులందరికీ ఇవే మా వినమ్రపూర్వక కృతజ్ఞతాభివందనాలు..

నిజాయితీ! నిబద్ధత!! పారదర్శకత!!! మీరిచ్చిన వరాలు ఇవే మా అవార్డులు! రివార్డులు!!

అందుకోండి మా 64 సంవత్సరాల ప్రస్థాన శుభాకాంక్షలు. మీ ఈ అనుబంధం.. మీ అనన్య సామాన్యమైన సహకారం.. మీ అపూర్వ నమ్మకం ఇలాగే కొనసాగాలని.. ఈ స్ఫూర్తిగా మా సేవలు అందిస్తూనే ఉంటామని తెలియజేస్తూ..

"నాటి స్వాతంత్ర్యోద్యమ చైతన్య జ్వాల సాక్షిగా నవ భారత ఆవిష్కారానికి స్ఫూర్తిగా.. 1961 సంవత్సరంలో నేరెళ్ళ వారి 'ఇండియన్ ఏజెన్సీస్' స్థాపించబడింది. నాడే ప్రపంచస్థాయి నాణ్యమైన ఉత్పత్తులు, ఉపకరణాలు, వస్తువులను వరంగల్ ప్రజలకు అదీ! సామాన్యులకు అందుబాటులో ఉండే ధరలలో 'ఇండియన్ ఏజెన్సీస్' స్థాపన జరగడం, వ్యవస్థాపకులు శ్రీనేరెళ్ళ ధనుంజయ గారి మేధస్సు సునిశిత వ్యాపార దార్శనికతకు తార్కాణం!. నాడు నేరెళ్ళ ధనుంజయ గారి ఉన్నత విద్యార్హతలకు వారి నిపుణత, వివిధ అంశాలపై ఆయనకున్న నైపుణ్యం, ఆంగ్ల భాషపై పట్టుకు ఎన్నో ఉద్యోగావకాశాలు అందివచ్చినా! తన స్థితప్రజ్ఞతపై నమ్మకంతో వినియోగదారుల సేవలో సంతృప్తిని ఆశించినవారై, వ్యాపార సామ్రాజ్య నిర్మాణానికే మొగ్గుచూపడం స్వయంఉపాధి రంగంవైపు అడుగులు వేయాలనుకుంటున్న నేటితరం యువతకు స్ఫూర్తిదాయకం.

ఎప్పటికప్పుడు నూతన ఒరవడిని ఒడిసి పట్టుకోవడం, ప్రపంచంలోనే ఆధునిక సాంకేతికను వరంగల్ ప్రజలకు అందుబాటులోకి తేవడం 'ఇండియన్ ఏజెన్సీస్' ప్రత్యేకత. ఎక్కడైనా వస్తువు అమ్మకంతోనే సరిపెట్టుకుంటారు, అమ్మకాల అనంతర సేవలు ఎంత కష్టమో మనందరికీ తెలుసు. కానీ నేరెళ్ళ ధనుంజయ అమ్మకం ఒక్కటే లక్ష్యం కాదని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ఉత్పత్తుల సరఫరాదార్లకు, వినియోగదార్లకు మధ్య అవగాహన కల్పించి సర్వీస్ ఇవ్వడం వారికే ప్రత్యేకం. వీరి విజయానికి కారణం అడుగగా. "జవాబుదారీతనం, పారదర్శకత, నమ్మకాలే తొలిమెట్టుగా ఉండాలని కస్టమర్లు మళ్ళీమళ్ళీ నమ్మకంతో వాళ్ళ అవసరాలకు మా వద్దకే రావడం, వారి బంధు మిత్రులకు సైతం ఇండియన్ ఏజెన్సీస్‌లో కొనుగోలు చేసేలా ప్రోత్సహించడం" అన్నారు.

EENADU eClassifieds

INDUSTRY

MACHINERY FOR SALE

GEN Samrat హార్వెస్టింగ్ మెషీన్లు, హైడ్రాలిక్, పంపులు, గేర్ బాక్స్‌లు, మోటార్లు, వరికోత మెషీన్లు, విడి భాగాలు. కియరెన్సు సేల్ 50% Dis. Ph:9246249543, 9000688888

MARRIAGE SERVICES

Wanted a Beautiful Muslim Girl for a Muslim Well Educated (Master Degree) Born in 1999, Height 5ft 8'' Working in Dubai. ✆ 8374932982.


PEOPLE CARE

OLD AGE HOME

ఒమేగా హోంకేర్ వంట/ఇంటిపని, వృద్ధులకు, పేషంట్లని, చిన్నపిల్లలను 24గం|| చూసుకొనుటకు మీ ఇంటి వద్దకే కేర్‌టేకర్స్‌ని పంపబడును. హైదరాబాద్. ✆ 89776 39664, 89776 39665.

REAL ESTATE

FLAT FOR SALE



HOUSE FOR SALE

Dassara offer - HMDA Gated Community Villas @ Gourelly , Nr Nagole - (Oct , 2026) Cont - 9110807341.

COMMERCIAL BUILDING FOR SALE

హన్మకొండ, సుబేదారి మేన్ రోడ్డులో మంచి కిరాయిలతో ఉన్న G+3 బిల్డింగ్ 355 Sq. Yards గల కమర్షియల్ బిల్డింగ్ అమ్మబడును.
Cell: 9866071830, 9502267322

LAND FOR SALE

Wgl Hyw Raigiri to 3kms 20 guntas red soil, cholleru to kunuru 40ft rd, wgl hyw 2nd bit Aushapur 167 yds s/f besides bawarchi hotel. Ph: 9908373456

PLOT FOR SALE

Waddapalli, 710 Sq.Y N/E, 40 ft road, 100 mtrs from Women's Degree College, @ 30,000/- p. Sq.Y, Negotiable. Ph: 9346313920

Kuda Layout: హసన్‌పర్తి సెంటర్ దగ్గరలో SBI Approved 201 Yds (33X55) East Plots మరియు సూర్యకుటీర్ కడిపికొండలో 175 Yds (35X45) East Plots Two Side 40' Road. 8328229045.

యాదగిరిగుట్ట, వంగపల్లిలో గేటెడ్ కమ్యూనిటీ యందు బ్యాంకు లోన్ సౌకర్యంతో ఓపెన్ ప్లాట్లు కలవు. రీసార్ట్స్, స్విమ్మింగ్‌పూల్, పార్క్ అన్ని వసతులతో. Ph: 8106340199

HNK, KITS అంబాల రోడ్, ముచ్చర్ల రోడ్ New Hywayకి 100మీ|| సమీపంలో 166 గ|| & 333 గ|| & 466 గ|| ప్లాట్లు అమ్మబడును. సంప్ర|| Ph: 9553255936.

TO LET

COMMERCIAL

S.V.N Roadలో కాకతీయ టాకీసు ప్రక్కన Indian Bank పైన 850 గల Hall చిట్‌ఫండ్స్ ఆఫీసులకు షాపింగ్‌లకు కిరాయికి ఇవ్వబడును. Cont: 9700721220.

నక్కలగుట్ట మేన్‌రోడ్డు Prime Locationలో Furnished Office Available for Rent/ Lease. Cont: 9866076441.

JOBS

శ్రీనివాస హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు/ నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. Hyd. లో. ✆ 6301330889, 6300799407.

ఫైర్ వర్క్స్ షాప్‌లలో పనిచేయుటకు హెల్పర్స్, లేబర్స్ & బాయ్స్ కావలెను. ₹700/- **ఇవ్వబడును.** @ హైదరాబాద్ ★ ఉచిత వసతి. 8985612927/ 8688965665.

కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికి స్త్రీ/పు|| ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15-40 వేలు. ఫ్రీ రూమ్ + భో|| Hyd. ✆ 7995365999.

వేములవాడలో ఒక్కరి కోసం వంట మనిషి (బ్రాహ్మణులు మాత్రమే) కావలెను. ఉచిత వసతి, భోజనం. పిల్లలకు స్కూలు విద్య ఉచితం. సెల్: 93966 48880.

డ్రైవర్స్ కావలెను Tata Ace నడుపుటకు Badze లైసెన్స్ కలిగిన వారికి ప్రాధాన్యత, జీతం 15-17 వేలు. స్మిత ఎంటర్‌ప్రైజెస్, కాశీబుగ్గ, వరంగల్. ✆ 9347219091.

TO BOOK YOUR CLASSIFIED
5 lines Advt.
B/W Rs. 430/-
Colour Rs. 495/- only
★ GST 5% అదనం
For Advertisement Enquiry
Please Contact to
80080 01791
80086 95558
80085 59193

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు. ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నర్సిరెడ్డి



మాట్లాడుతున్న యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి

వరంగల్ విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల మద్దతుతో వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గ యూటీఎఫ్ అభ్యర్థిగా అలుగుబెల్లి నర్సిరెడ్డి మరోసారి పోటీ చేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె. జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావా రవి తెలిపారు. శుక్రవారం హనుమకొండలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ప్రకటించారు. ఎమ్మెల్సీగా ఐదున్నర సంవత్సరాలు ఉపాధ్యాయ, అధ్యాపక, విద్యారంగ సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న నర్సిరెడ్డి చట్టసభల్లో ఉండాల్సిన అవసరముందని, అందుకే మరోసారి అభ్యర్థిగా నిలబెడుతున్నామని చెప్పారు. విద్యారంగ సమస్యలను ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తే నల్గొండ నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేపట్టినట్లు గుర్తు చేశారు. అభ్యర్థి, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ.. కేజీబీవీ, ఆదర్శ పాఠశాలల అభివృద్ధి, ఉపాధ్యాయుల సమస్యల సాధన కోసం కృషి చేస్తానని అన్నారు. సమావేశంలో తెలంగాణ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.శ్రీనివాస్, కె.సురేష్, తెలంగాణ విశ్వవిద్యాలయాల అధ్యాపకుల సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్‌కుమార్ లోథ్, ప్రిన్సిపాళ్ల సంఘం ప్రతినిధి శ్రీనివాస్, ఎంఎస్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొండయ్య, మహేశ్, వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉర్సు రంగలీలా మైదానంలో దసరా ఉత్సవాలు



సిద్ధమైన రావణాసురుడి బొమ్మ

కరీమాబాద్, న్యూస్‌టుడే: కరీమాబాద్ ఉర్సు గుట్ట రంగలీలా మైదానంలో జరిగే దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తిచేశారు. స్థానిక దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం అన్ని రకాల ఏర్పాట్లు చేసింది. వరంగల్ మహా నగర పాలక సంస్థ, కూడా, ఆర్ అండ్ బీ, ఎన్పీడీసీఎల్, వైద్య ఆరోగ్యశాఖ, పోలీసు శాఖలు రావణ వధ ఉత్సవాలు నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తిచేశాయి. శనివారం సాయంత్రం 6 నుంచి ప్రారంభమై రాత్రి 9 గంటల వరకు రావణవధ పూర్తి వరకు కొనసాగుతాయి. మిల్స్ కాలనీ సీఐ వెంకటరత్నం ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు పూర్తిచేశామని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నాగపూరి సంజయ్‌బాబు తెలిపారు.

బ్యాడ్మింటన్‌లో చేతన్ శౌర్యకు పతకం



వరంగల్ క్రీడా విభాగం, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో హనుమకొండ పెద్దమ్మగడ్డ ప్రాంతానికి చెందిన క్రీడాకారుడు శ్రీచేతన్‌శౌర్య రజత పతకం సాధించాడు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఈనెల 3 నుంచి 11వ తేదీ వరకు ఆల్ ఇండియా సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ ర్యాంకింగ్ పోటీలు జరిగాయి. శ్రీచేతన్‌శౌర్య అండర్-15 డబుల్స్ విభాగంలో ఈ పతకం సాధించాడు. నగరపాలక సంస్థ ఇండోర్ స్టేడియంలో కోచ్ శ్రీధర్ వద్ద ఆయన తర్ఫీదు పొందుతున్నాడు. షట్లర్‌ను వరంగల్ బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడు డా. రమేష్‌కుమార్, కార్యదర్శి పింగిళి రమేష్‌రెడ్డి అభినందించారు.


ఉపాధ్యాయ ఖాళీలను పారదర్శకంగా చూపాలని వినతి

మానుకోట, న్యూస్‌టుడే: డీఎస్సీ-2024 ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులకు పాఠశాలల కేటాయింపులో ఖాళీలను పారదర్శకంగా చూపించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కే యాకూబ్ కోరారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా విద్యాశాఖ ఏసీజీఈ మందుల శ్రీరాములుకు వినతి పత్రం అందజేశారు. యూడైస్ ప్లస్ ఉన్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అత్యవసరం, ప్రాధాన్యత ఉన్న ఖాళీలను ఎలాంటి అనుమానాలకు తావు ఇవ్వకుండా చూపించాలన్నారు. జులైలో బదిలీ అయి రిలీవ్ కాని ఉపాధ్యాయులను ముందుగా వారి స్థానాలకు పంపించి వాటిని కూడా ఖాళీలుగా చూపాలన్నారు. కార్యక్రమంలో సంఘం ఆడిట్ కమిటీ సభ్యులు హరినాయక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


మరిపెడ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో


పడమటిగూడెంలో దుర్గామాత వద్ద యూత్ సభ్యులు


గార్లలో..


దోర్నకల్‌లో ..


దీపాల కాంతుల్లో అమ్మవారి ప్రతిమ

దుర్గతి నాశిని... సద్గతి దాయిని

న్యూస్‌టుడే బృందం: డోర్నకల్‌లో దుర్గామాతా శుక్రవారం శ్రీమహిషాసురమర్ధినిదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. డోర్నకల్‌లోని శ్రీముత్యాలమ్మతల్లి గుడిలో శుక్రవారం దుర్గా హోమం జరిపారు. ప్రత్యేక పూజల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, వ్యాపార, వాణిజ్య ప్రముఖులు పాల్గొన్నారు. దేవీ శరన్నవరాత్రులు పురస్కరించుకొని స్థానిక మహేశ్వరీ భవన్‌లో దాండియా నృత్యాలు, జాగరణ పూజలు నిర్వహించారు. చిన్నా పెద్దా ఉత్సాహంగా నృత్యాలు చేశారు. ఎమ్మెల్యే మురళీనాయక్, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ దంపతులు పాల్గొని సందడి చేశారు.


గుండెపుడిలో..


మానుకోటలోని మహేశ్వరీ భవన్‌లో యువతుల నృత్యం


దాట్లలో మహిషాసురమర్ధిని అవతారంలో అమ్మవారు


కొమ్ములవంచలో


మహిషాసురమర్ధిని అవతారంలో..


మానుకోటలో భక్తులకు అన్నదానం

358 మంది ఉపాధ్యాయుల చేరిక

మానుకోట, న్యూస్‌టుడే: జిల్లాలో డీఎస్సీ-2024 ద్వారా ఎంపికై నియామక పత్రాలు పొందిన 358 మంది నూతన ఉపాధ్యాయులు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జాయినింగ్ రిపోర్ట్ అందించారని డీఈఓ రాజేశ్వర్ తెలిపారు. రెండు రోజులుగా ఈ ప్రక్రియను నిర్వహించామన్నారు. శుక్రవారం ఈ ప్రక్రియలో డీఈఓ కార్యాలయ సూపరింటెండెంట్ ఉమామహేశ్వర్, కవిత, ఏసీజీఈ మందుల శ్రీరాములు, సమన్వయకర్తలు అజాద్ చంద్రశేఖర్, సంతోశ్ తదితరులు పాల్గొన్నారు.

రావణవధ కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు

మహబూబాబాద్, న్యూస్‌టుడే: దసరా ఉత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించనున్న వేడుకల్లో పురపాలక సంఘం ఆధ్వర్యంలో రావణ వధకు ఏర్పాట్లు పూర్తి చేశారు. పాతబజార్ హనుమంతునిగూడెంలోని దసరా వేడుకల ప్రాంగణంలో 40 అడుగుల రావణుడి ప్రతిమను ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవాల్లో భాగంగా సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించనున్నారు. పట్టణ నలుమూలల నుంచి వేలాది మంది తరలివస్తారు. దసరా వేడుకల ప్రాంగణంలో దహనం చేసేందుకు ఓ వైపు భారీ ఎత్తయిన రావణుడి ప్రతిమ, మరోవైపు ముఖ్య అతిథుల కోసం వేదిక, పక్కనే సాంస్కృతిక ప్రదర్శనలకు మరో వేదికను సిద్ధం చేశారు. వాసవి కన్యకాపరమేశ్వరీ ఆలయం, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం, వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణాల్లో శమీ పూజలు నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా గురువారం రాత్రి నిర్వహించిన వివేకానంద సెంటర్ నుంచి ఎన్టీఆర్ మైదానం వరకు పోలీసులు ముందస్తు చర్యలు తీసుకోకపోవడంతో ట్రాఫిక్ స్తంభించి బతుకమ్మలతో వెళుతున్న మహిళలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాహనాలన్నింటిని ఎన్టీఆర్ మైదానం వరకు అనుమతించడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. శనివారం నిర్వహించే రావణవధ కార్యక్రమాన్ని తిలకించేందుకు భారీ సంఖ్యలో వచ్చే వాహనాలు, ప్రజల రద్దీని గుర్తించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.


రావణవధ కార్యక్రమం వద్ద అతిథుల కోసం ఏర్పాటు చేసిన వేదిక

పతంజలి ప్రాణయోగ ఆరోగ్య సేవా కేంద్రంలో విజయదశమి సందర్భంగా శనివారం ఉదయం 10 గంటలకు ఆర్యసమాజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక పతంజలి ప్రాణయోగ ఆరోగ్య సేవ కేంద్రంలో దేవ పూజ, యజ్ఞం నిర్వహించనున్నట్లు ట్రస్ట్ అధ్యక్షుడు నారాయణప్రకాశ్‌లోయా ఒక ప్రకటనలో తెలిపారు.

దొడ్డి కొమురయ్య విగ్రహ ప్రతిష్ఠ భూమిపూజ

గూడూరు, న్యూస్‌టుడే: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య విగ్రహ ప్రతిష్ఠ భూమి పూజ కార్యక్రమాన్ని జిల్లా కురుమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. మండల కేంద్రంలోని గొల్లగూడెంలో 365 జాతీయ రహదారి పక్కన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా నిజాం సంస్థానంలో కొనసాగుతున్న నిరంకుశత్వానికి ఎదురొడ్డి నిలిచారన్నారు. భూమి కోసం, వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం పోరాడి అమరుడయ్యాడన్నారు. దొడ్డి కొమురయ్య లాంటి మహనీయుల నుంచి ప్రజలు స్ఫూర్తి పొంది వారి త్యాగాలను భావితరాలకు తెలియజేయాలన్నారు. దొడ్డి కొమురయ్య విగ్రహదాత చీర భిక్షపతిని అభినందించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టె వెంకన్న, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు చీర అశోక్, జిల్లా ముఖ్య సలహాదారులు కోరె పాపయ్య, ఏపూరు రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు నూనావత్ రమేష్, చెల్పూరి వెంకన్న, కురుమ సంఘం మండల అధ్యక్షులు ఉపేందర్, కిషన్, సాంబయ్య, కొమ్మాలు, కత్తి స్వామి తదితరులు పాల్గొన్నారు.


ప్రసంగిస్తున్న జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్

రెండు క్వింటాళ్ల బియ్యం పట్టివేత

మహబూబాబాద్ రూరల్, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనాలపై అక్రమంగా తరలిస్తున్న రెండు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై వి.దీపికారెడ్డి తెలిపారు. రవి, కిషన్‌ను అదుపులోకి తీసుకోగా సతీష్ పరారీలో ఉన్నట్లు ఎస్సై తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో ఒకరి మృతి

కేసముద్రం, న్యూస్‌టుడే: పెనుగొండ గ్రామంలో అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు.. కడపకు చెందిన భవన నిర్మాణ కార్మికుడు లక్క ప్రశాంత్(31) భార్య అమీనా, ఇద్దరు పిల్లలతో ఉపాధి కోసం నాలుగు నెలల కిందట పెనుగొండ గ్రామానికి వలస వచ్చారు. వీరితోపాటు అమీనా తల్లి, సోదరుడు కూడా వచ్చి అదే వీధిలో మరో ఇంట్లో ఉంటున్నారు. ప్రశాంత్ భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. కుటుంబ కలహాల కారణంగా గురువారం రాత్రి దంపతులు గొడవపడ్డారు. శుక్రవారం ఉదయం అయిదు గంటల ప్రాంతంలో ప్రశాంత్ ఆత్మహత్యాయత్నం చేశారంటూ భార్య అమీనా, ఆమె కుటుంబ సభ్యులు అతడ్ని ఆటోలో మహబూబాబాద్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు అప్పటికే అతడు మృతి చెందినట్లు తెలిపారు. ఉరివేసుకొని ఆత్మహత్యకు యత్నించాడని అమీనా, ఆమె బంధువులు వైద్యులకు తెలిపారు. అనుమానాలు వ్యక్తం చేస్తూ వైద్యులు కేసముద్రం పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై మురళీధర్‌రాజు అమీనాతోపాటు అమె తరుపు బంధువులను విచారించారు. పొంతన లేని సమాధానం చెబుతుండటంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. ప్రశాంత్ తలపై గాయాలుండడంతో హత్యగా అనుమానించి ఆ కోణంలో విచారణ కొనసాగిస్తున్నట్లు ఎస్సై మురళీధర్‌రాజు తెలిపారు.

ఎస్పీని కలిసిన విజేతలు

నెహ్రూసెంటర్, న్యూస్‌టుడే: ఈ నెల 3,4 తేదీల్లో భద్రాద్రి-కొత్తగూడెం జోనల్ పోలీస్ డ్యూటీ మీట్‌లో మహబూబాబాద్ జిల్లాకు పతకాలు రావడం అభినందనీయమని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. పతకాలు సాధించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని శుక్రవారం ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని ఎస్పీ అభినందించారు. బాంబ్ స్క్వాడ్ ఆరు బంగారుతో పాటు పలు పతకాలు వచ్చినట్లు తెలిపారు. ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.



ఉమ్మడి వరంగల్ అభివృద్ధికి కృషి

నెల్లికుదురు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని వరంగల్ ఎంపీ కడియం కావ్య పేర్కొన్నారు. నెల్లికుదురు మండలం ఎర్రబెల్లిగూడెంలో తన సమీప బంధువుల ఇంట్లో శుక్రవారం నిర్వహించిన శుభకార్యానికి ఆమె హాజరయ్యారు. గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు.

ఆకేరులో మాజీ ఎంపీ ఆటవిడుపు



చిన్నగూడూరు - ఉగ్గంపల్లి మార్గం మధ్యలోని ఆకేరు వాగులో మహబూబాబాద్ మాజీ ఎంపీ మాలోత్ కవిత కుటుంబసమేతంగా శుక్రవారం కొద్దిసేపు చేపల వేట సాగించారు. దసరా పండగ పురస్కరించుకొని తన తండ్రి మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఇంటికి ఉగ్గంపల్లికి వచ్చిన సందర్భంగా ఆమె కొద్దిసేపు చెరువు వద్ద సరదాగా గడిపారు.

– న్యూస్‌టుడే, చిన్నగూడూరు (మరిపెడ)

పిడుగు పడి గేదె మృతి

డోర్నకల్, న్యూస్‌టుడే: పెరుమాండ్లసంకీసలో శుక్రవారం రాత్రి పిడుగు పడి గేదె మృతి చెందింది. గ్రామంలోని కొత్తూరు కాలనీకి చెందిన నాజియా ఈ మధ్యే గేదె కొనుగోలు చేశారు. ఇంటికి సమీపంలోని ఒక వేప చెట్టు కింద కట్టేశారు. ఉరుములు మెరుపులతో వర్షం కురుస్తున్న సమయంలో పిడుగుపడి గేదె చనిపోయి ఉంది.

నేడు జాతీయ జెండావిష్కరణ

గార్ల, న్యూస్‌టుడే: స్థానిక జెండా బజారులో విజయదశమిని పురస్కరించుకొని శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు జాతీయ జెండాను ప్రత్యేకాధికారి, ఎంపీడీవో మంగమ్మ ఆవిష్కరించనున్నారు. నైజాం కాలం నుంచి ఈ ఆనవాయితీ కొనసాగుతోంది. సర్పంచి పదవీకాలం ముగిసినందున ప్రత్యేకాధికారి జాతీయ జెండావిష్కరణ చేయనున్నట్లు పంచాయతీ కార్యదర్శి కిషన్‌నాయక్ తెలిపారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

దంతాలపల్లి, న్యూస్‌టుడే: దంతాలపల్లిలోని మహాత్మా జ్యోతిబాపులే బీసీ బాలుర పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇక్కడి భారతీ విద్యామందిర్‌లో 2000-2001 విద్యాసంవత్సరం పదోతరగతి విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తమకు బోధించిన గురువులను శాలువాలతో సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు శంభారెడ్డి, ఉపాధ్యాయులు వెంకన్న, నరోత్తంరెడ్డి, సింహయ్య, ప్రతాప్, తదితరులున్నారు.



మెరిట్ జాబితా వెల్లడి

మానుకోట, న్యూస్‌టుడే: జిల్లాలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో (కేజీబీవీ) ఖాళీగా ఉన్న ఒప్పంద అధ్యాపకుల పోస్టులను భర్తీ చేసేందుకు 2023 జులైలో నిర్వహించిన అర్హత పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు, ఈ విద్యా సంవత్సరం (2024-25)లో ఖాళీగా ఉన్న స్పెషల్ ఆఫీసర్, పీజీసీఆర్టీ, సీఆర్టీ, పీఈటీల పోస్టులను ఒప్పంద పద్ధతిలో భర్తీ చేసేందుకు 1:3 మెరిట్ జాబితాల్లో ఉన్న అభ్యర్థుల వివరాలను ఈ నెల 15న జిల్లా కేంద్రంలో ఐడీఓసీ (జిల్లా కలెక్టరేట్)లోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ప్రకటించనున్నట్లు డీఈఓ రాజేశ్వర్ తెలిపారు. ఈ జాబితాలోని అభ్యర్థులు తమ ధ్రువపత్రాల పరిశీలనకు 16న డీఈఓ కార్యాలయంలో తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.

ఉన్నత చదువుతోనే ఉజ్వల భవిత

తొర్రూరు, న్యూస్‌టుడే: ఉన్నత చదువులే ఆయుధంగా కష్టపడి చదివి పద్మశాలీ విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ తెలిపారు. డివిజన్ కేంద్రంలోని వందేమాతరం ఫౌండేషన్‌లో శుక్రవారం జిల్లాస్థాయి పద్మశాలీ ప్రతిభా పురస్కార్ అవార్డు కార్యక్రమం నిర్వహించారు. పదోతరగతి, ఇంటర్, ఇంజినీరింగ్, వైద్యవిద్యలో ప్రతిభ కనబరిచిన పద్మశాలీ విద్యార్థులతోపాటు ఉద్యోగులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో డాక్టర్ రమేష్, మల్లయ్య, అశోక్, వెంకన్న, వెంకటేశ్వర్లు, పులీందర్, నాగేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.


సన్మానం పొందిన పద్మశాలీ విద్యార్థులు, ఉద్యోగులతో నిర్వాహకులు